క్లుప్తంగా

కోనసీమలో మిన్నంటిన హర్షాతిరేకాలు



జి.అగ్రహారంలో చిన్నారులకు చాక్లెట్లు పంచుతున్న శివకేశవ యూత్ సభ్యులు

అంబాజీపేట: రిపబ్లిక్ డే సందర్భంగా **న్యూఢిల్లీలో** శకటాల ప్రదర్శనలో ఆంధ్ర**ప్రదేశ్ తర**పున ఏకాదశ రుద్ర ప్రభల శకటాన్ని **ప్రదర్శించడంతో** కోనసీమలో హర్షాతిరేకాలు **మిన్నంటాయి.** దేశ, విదేశాల్లో ఉన్న **కోనసీమ** వాసులు ఈ దృశ్యాన్ని టీవీల్లో వీక్షిస్తూ తన్మయత్వం చెందారు. శకటాల ప్రదర్శనలో మొదటిగానే ఆంధ్రప్రదేశ్ శకటమైన ఏకాదశ రుద్రుల ప్రభలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గంగలకుర్రు అగ్రహారంలో గురువారం పండగ చేసుకున్నారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి, మిఠాయిలు, చాక్లెట్లు పంచారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకుని స్థానిక హైస్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సుమారు 150 అడుగుల జాతీయ జెండాతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

డీలర్ల సంఘం అధ్యక్షుడిగా బాలయోగి



మామిడికుదురు: మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా చిట్టూరి బాలయోగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానికంగా గురువారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బత్తుల ప్రేమసార, కార్యదర్శిగా ఎం.సూర్యనారాయణరాజు, కోశాధికారిగా కుంచే శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

రజక సంఘం మండల కార్యవర్గం ఏకగ్రీవం

మామిడికుదురు: మండల రజక సంఘం అధ్యక్షుడిగా కోటిపల్లి సాయిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల శాఖ మాజీ అధ్యక్షుడు నగరపు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన స్థానికంగా గురువారం జరిగిన సమావేశంలో రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గుడిమెళ్లంక కాశీ, కార్యదర్శిగా పసుపులేటి వెంకటకుమార్, కోశాధికారి పసుపులేటి ధర్మయ్య, కమిటీ సభ్యులుగా నేదునూరి రాజ్‌కుమార్, ముంగండ శివకుమార్, అన్నవరపు సుబ్రహ్మణ్యం, తాటిపాక సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ప్రతినిధులకు పూలమాల వేసి శాలువలతో సత్కరించారు.

ఘనంగా షిర్డీ సాయి వార్షికోత్సవం

మామిడికుదురు: పెదపట్నంలంకలో కొలువుదీరిన షిర్డీ సాయిబాబా నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సాయిబాబాకు 54 లీటర్ల ఆవునెయ్యితో నెయ్యాభిషేకం, పంచామృతాలు, పళ్ల రసాలతో అభిషేకించారు. అనంతరం నిర్వహించిన అర్చన, సామూహిక పూజలో పలువురు భక్తులు పాల్గొన్నారు. తదుపరి మూలమంత్ర హోమాలు, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను ఆద్యంతం ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.



రావులపాలెం పంచాయతీ వద్ద **జెండా ఎగురవేస్తున్న కార్యదర్శి దుర్గాప్రసాద్**



జి.అగ్రహారంలో 150 అడుగుల జాతీయ **జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు**



సఖినేటిపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద **జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మల్లిబాబు**



కొత్తపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద **ప్రసంగిస్తున్న ఎంపీపీ గంగాధరరావు**



అయినవిల్లి ఎంపీపీ కార్యాలయం వద్ద జెండా **ఎగురవేస్తున్న ఎంపీడీఓ శ్రీవెంకటాచార్య**

త్యాగాల ఫలితమే స్వాతంత్య్ర భారతం

- ఎమ్మెల్యే జగ్గిరెడ్డి
- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు

రావులపాలెం: ఎందరో స్వాతంత్య్ర సమరయోధుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్య్ర భారతం అని, భారత రాజ్యాంగాన్ని 1950 జనవరి 26న అమల్లోకి తీసుకువచ్చిన సందర్భంగా మనం గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దేవరపల్లి బాలయోగిపేట జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన గణతంత్ర దిన వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారికి నగదు, బహుమతులు అందజేశారు. పాఠశాల ఆవరణలో రూ.5 లక్షల జెడ్పీ నిధులతో నిర్మించే సైకిల్ షెడ్డుకు శంకుస్థాపన చేశారు. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గన్నవరపు వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యుడు మాజీ కర్రి వీరేడ్డి, పితాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, పంచాయతీ వద్ద సెక్రటరీ ఎల్.దుర్గాప్రసాద్ పతకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అరటి మార్కెట్‌యార్డు, ఆర్టీసీ డిపో, పోలీస్‌స్టేషన్ తదితర ప్రాంతాల్లో గణతంత్ర దినోత్సవాలను జెండా ఎగరేసి ఘనంగా నిర్వహించారు.

దేశ ఐక్యతకు చిహ్నం.. గణతంత్రం: ఎమ్మెల్యే రాపాక

మలికిపురం: దేశ ఐక్యతకు చిహ్నంగా గణతంత్ర వేడుకలు నిలుస్తాయని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మలికిపురంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల్లో స్వాతంత్య్ర స్ఫూర్తిని రగిలించిన ఆ నాటి జాతీయ నేతల పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత చక్కని ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. అనంతరం దేశ నాయకుల చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ ఉండ్రు బాబ్జీరాజు, తహసీల్దార్ వీవీ నరసింహారావు, తదితర అధికారులు పాల్గొన్నారు. మలికిపురం ఎంవీఎన్ జేఎస్‌అండ్‌ఆర్వీఆర్ డిగ్రీ కళాశాల భారత గణతంత్ర వేడుకలను కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై హరికోటిశాస్త్రి జెండాను ఆవిష్కరించారు. మండల వెలుగు కార్యాలయం వద్ద టి.జోగారావు, ఉపాధి హామీ కార్యాలయాల వద్ద కూడా జెండా ఆవిష్కరణ చేశారు. ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ విజయశ్రీ జెండా ఎగరవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్ల వద్ద జెండా ఎగరవేశారు.



మలికిపురం ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు



దేవరపల్లిలో విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

కొత్తపేటలో..

కొత్తపేట: భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, ఆ రాజ్యాంగ స్ఫూర్తితో జాతీయ సమైక్యతను చాటుదామని ఎంపీపీ మార్గన గంగాధరరావు పిలుపునిచ్చారు. గురువారం భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అవిడి పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి పి.రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ గంగాధరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఈ.మహేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ కె.పెద్దిరాజు, విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈఓ మట్టపర్తి హరిప్రసాద్ జాతీయ పతాకాల్ని ఆవిష్కరించారు. ఇతర మండల కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, కరస్పాండెంట్లు జాతీయ పతాకాలను ఎగరవేశారు.

ఆలమూరులో..

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆలమూరు ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవాని, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ జీవీ మురళీ ఆలమూరు వ్యవసాయశాఖ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద ఏడీఏ కె.నాగేశ్వరరావు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై ఎస్.శివప్రసాద్ పతాక ఆవిష్కరణ చేశారు. మండలంలోని ఆయా పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రభుత్వ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను జరుపుకొని మిఠాయిలు పంచారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకొన్నారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఐ.రత్నంరాజు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కార్యాలయం, జెడ్పీ హైస్కూల్, పీఎస్ వద్ద ఎస్సై ఎ.చైతన్యకుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలల వద్ద హెచ్‌ఎంలు జాతీయజెండా ఆవిష్కరించారు. తొలుత గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. గంగలకుర్రు అగ్రహారంలో జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపీటీసీ విత్తనాల దుర్గాభవాని తదితరుల ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

సఖినేటిపల్లిలో..

సఖినేటిపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం రిపబ్లిక్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎంపీపీ వీరా మల్లిబాబు ఎరుగవేసి వందనం చేశారు. వైఎస్ ఎంపీపీ-1 రాపాక దీవెన కుమారి, ఎంపీటీసీలు దొండపాటి సునీత, యెనుముల కొండమ్మ, నల్లి రత్నకుమార్, ఈవోపీఆర్డీ కె.సూర్యనారాయణ, ఏపీఎం డి.అజయ్, ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా సఖినేటిపల్లి పంచాయతీ వద్ద కూడా రిపబ్లిక్ డే నిర్వహించారు. జాతీయ పతాకాన్ని సర్పంచ్ గొల్లమండల చిట్టిబాబు ఎగుర వేశారు. జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఏజెన్సీ నుంచి వలస వచ్చిన కుటుంబానికి కొత్తగా మంజూరైన రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి జంపన బుజ్జీరాజు, సర్పంచ్ చిట్టిబాబు అందజేశారు. లూథరన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ నల్లి ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

రాజోలులో..

రాజోలు: స్థానిక కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రమీలరాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జూనియర్ సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు. అలాగే రాజోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఎస్.బాలాజీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బీఎం ముక్తేశ్వరరావు, రాజోలు పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ శేఖర్‌బాబు జాతీయ పతాకాలను ఎగురవేశారు. రాజోలు బాలుర, బాలికోన్నత పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.



రాజోలు కోర్టు కాంప్లెక్స్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలరాణి

అయినవిల్లిలో..

అయినవిల్లి: మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీఓ తాడి శ్రీ వెంకటాచార్య జెండా ఎగురవేశారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అయినవిల్లి పెదపేట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గన్నవరపు సూర్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా వంతులైన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. పొట్టిలంకలో ప్రజాహిత చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ , చైర్మన్ ఎస్ఎస్ మునేశ్వరరావు స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలు అందజేశారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు బిర్యానీ ప్యాకెట్లు పంచారు.

నేడు కొబ్బరి, కోకోలపై అవగాహన సదస్సు

అంబాజీపేట: వాతావరణ మార్పుల వల్ల కొబ్బరి, కోకో పంటల్లో చూపే ప్రభావంపై నాబార్డు ఆధ్వర్యంలో అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించనున్నట్లు పరిశోధన కేంద్రం అధిపతి బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సదస్సు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతుందన్నారు. నాబార్డు ఏజీఎంతో పాటు శాస్త్రవేత్తలు పాల్గొననున్నారు.

పేదలకు వరం ఉజ్వల యోజన

మామిడికుదురు: ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం మహిళలకు వరం అని స్థానిక సర్పంచ్ గొస్ మొహిద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్ పేర్కొన్నారు. రాజోలు విజయ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉజ్వల యోజన పథకంపై మామిడికుదురులో గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయిని యల్లమిల్లి విజయభారతిని సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పన సూర్యకుమారి, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

శివాలయం పేరు మార్పుపై దీక్ష

ఆలమూరు: మండలంలోని జొన్నాడలో వేంచేసిన ఉమా మల్లేశ్వరస్వామి (శివాలయం)లో అమ్మవారి పేరు మార్పును నిరసిస్తూ ఆ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ద్విభాష్యం శ్రీనివాసు గురువారం ఆమరణ దీక్ష చేపట్టారు. శివాలయంలో ఉమా అమ్మవారిగా మంత్రోచ్చారణ చేయాల్సిన పూజారులు పార్వతిగా సంబోధిస్తూ ఆలయ నిర్మాణదాతలు, భక్తులను తీవ్రంగా అవమాన పరుస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికే పలుమార్లు నిరసన దీక్షను చేపట్టినా అధికారులు పట్టించుకోకపోవడంతో అమరణ దీక్షను చేపట్టానన్నారు. శాస్త్రానికి విరుద్ధంగా అమ్మవారి పేరును మార్చడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఆలయ నిర్మాణదాతలు, వారసుల అభీష్టం మేరకు ఉమా మల్లేశ్వరస్వామి ఆలయంగానే మంత్రోచ్చారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కొపనాతి కృష్ణమ్మ విగ్రహావిష్కరణ



పల్లిపాలెంలో కృష్ణమ్మ విగ్రహావిష్కరణలో పాల్గొన్న గ్రామస్తులు

సఖినేటిపల్లి: మండలంలోని పల్లిపాలెంలో గురువారం అంతర్వేది ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ విగ్రహాన్ని గ్రామస్తులు ఆవిష్కరించారు. స్థానిక అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధులు సుమారు రూ.35 లక్షలతో ఈ కాంస్య విగ్రహాన్ని తయారు చేయించారు. తొలుత గ్రామ ఉపసర్పంచ్ చింతా ముత్యాలరాజు దంపతులతో విగ్రహం వద్ద అంతర్వేది ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు వాడపల్లి బుచ్చిబాబు శాస్త్రోక్తంగా పూజలు చేయించారు. అనంతరం విగ్రహాన్ని ప్రతినిధులు సమక్షంలో ఆవిష్కరించారు. సర్పంచ్ ఒడుగు శ్రీను, ఎంపీటీసీ పోతాబత్తుల భాస్కరరావు, మాజీ అంతర్వేది ట్రస్టీ తిరుమాని ఆచార్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలువురికి ప్రశంసాపత్రాలు





అమలాపురంలో కలెక్టర్ హిమాన్షుశుక్లా, ఎంపీ అనురాధ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న పి.గన్నవరం డీటీ గోపాలకృష్ణ, పి.గన్నవరం ఎస్సై పి.గంగాభవాని, అబ్దుల్‌కలాం ట్రస్టు చైర్మన్ బి.వెంకటేశ్వరరావు, మామిడికుదురు ఎస్సై బాషా, లక్కవరం కెనరా బ్రాంచ్ మేనేజర్ సంతోష్, మలికిపురం ఏఈ సతీష్, కొత్తపేట ఏపీవో ఎన్.ఆనంద్‌కుమార్, కొత్తపేట ఆర్డీవో కార్యాలయ జేఏ సురేష్‌కుమార్, పొడగట్లపల్లి వెటర్నరీ అధికారి ఎం.రామారావు, మూలస్థానం ఈవో కృష్ణ, సఖినేటిపల్లి ఎస్సై ఫణిమోహన్, సఖినేటిపల్లి డీటీ భాస్కర్, అయినవిల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి మంగాదేవి (ఎడమ నుండి కుడివైపు)

పి.గన్నవరం/మామిడికుదురు/మలికిపురం/కొత్తపేట/రావులపాలెం/ఆలమూరు/సఖినేటిపల్లి/అంబాజీపేట/అయినవిల్లి/: గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ చింతా అనురాధలు గురువారం పలువురు అధికారులకు సేవ ప్రశంసా పత్రాలు అందించారు. పి.గన్నవరం నుంచి ఎస్సై పి.గంగాభవాని, డీటీ గోపాలకృష్ణ, అబ్దుల్‌కలాం ట్రస్టు చైర్మన్ బీమాల వెంకటేశ్వరరావు, మలికిపురం మండలం లక్కవరం కెనరా బ్యాంకు నుంచి మేనేజర్ పీఎస్ సంతోష్, ఫౌండర్ ఆర్.గోపాలకృష్ణంరాజు, మలికిపురం మండల విద్యుత్ శాఖ ఏఈ మద్దూరి సతీష్, కొత్తపేట నుంచి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఇన్‌చార్జ్ ఏపీఓ నేతల ఆనంద్‌కుమార్, స్థానిక ఆర్డీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ మట్టపర్తి సురేష్‌కుమార్, రావులపాలెం మండలం పొడగట్లపల్లి వెటర్నరీ అధికారి మోటూరి రామారావు, ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం హిందూ దేవాలయాల ఈఓ కృష్ణ, సఖినేటిపల్లి మండల ఎస్సై అడపా ఫణిమోహన్, డీటీ సీహెచ్ భాస్కర్, వీఆర్వోల సంఘ అధ్యక్షుడు వి.రామరాజు, సఖినేటిపల్లి పీహెచ్‌సీలో ఎంపీహెచ్‌ఎస్‌గా పనిచేస్తున్న పీఎల్ఎన్ స్వామి, ఏఎన్ఎం జి.హారతి, అంతర్వేది దేవస్థానం ఏఎన్ఎం కె.అనితకుమారి, అంబాజీపేట ఎస్సై డి.చైతన్యకుమార్, అయినవిల్లి ఎంపీడీవో తాడి శ్రీవెంకటాచార్య, పీహెచ్‌సీ వైద్యాధికారి బి.మంగాదేవి, చింతనలంక జెడ్పీ స్కూల్ హెచ్ఎం పీవీ రవి ప్రసాద్, ఆశా కార్యకర్త జి.లక్ష్మి ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

వశిష్ట ఆశ్రమంలో 28న ధ్వజప్రతిష్ఠ

సఖినేటిపల్లి: అంతర్వేది ఏటిగట్టు దిగువన పల్లిపాలెం గ్రామ పరిధిలోని వశిష్ట సేవాశ్రమంలో ఈ నెల 28న 108 మంది దేవతలు కొలువు దీర్చిన దివ్యధామంలో ధ్వజప్రతిష్ఠ చేయనున్నట్టు సేవాశ్రమం గురువు ప్రసాదరాజు అన్నారు. గురువారం ఆయన సేవాశ్రమంలో మీడియాతో మాట్లాడుతూ, ప్రతిష్ఠతో పాటు చతుర్వేద గోపుర శిఖర ప్రతిష్ఠ, నక్షత్ర సహిత అక్షర దేవతా ప్రతిష్ఠా మహోత్సవం ఏర్పాటు చేశామన్నారు. అలాగే పూర్ణాహుతి, వేదస్వస్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కాగా సేవాశ్రమం చుట్టూ వృత్తాకారంలో మహా ప్రాకార మండపం కూడా నిర్మాణం పూర్తి చేశారు.



పల్లిపాలెంలో వృత్తాకారంలో మహా ప్రాకార మండపం మధ్యలో సేవాశ్రమం

ఉత్సవ కమిటీ బాధ్యతాయుతంగా పనిచేయాలి

సఖినేటిపల్లి: రానున్న అంతర్వేది తీర్థమహోత్సవాల్లో భక్తుల సేవే పరమావధిగా సమన్వయంతో, బాధ్యతాయుతంగా పని చేయాలని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. గురువారం అంతర్వేది దేవస్థానం ప్రాంగణంలో టూరిజం గెస్ట్‌హౌస్‌లో ఈ నెల 28 నుంచి మొదలయ్యే ఉత్సవాల్లో సేవలందించే ఉత్సవ సేవా కమిటీ సభ్యులను ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ మేరకు సభ్యులను ఆయన దేవస్థానం కండువాలను మెడలో వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కాగా సుమారు 63 మంది వరకూ సభ్యులుగా ఉత్సవాల్లో 10 రోజుల పాటు సేవా బాధ్యతలను నిర్వర్తించనున్నారు.



అంతర్వేదిలో ఉత్సవ సేవా కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే రాపాక